

ఉమామహేశ్వరం ఆలయంలో కుంకుమార్చన చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు


లొద్ది మల్లయ్య గుహలోకి వెళుతున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో..

తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తిశ్రద్ధలతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచే భక్తులు తండోపతండాలుగా ఆలయాలకు తరలివచ్చారు. క్యూలైన్‌లో బారులుతీరారు. ఉమ్మడి జిల్లాలోని నాగర్‌కర్నూల్, జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లాల్లో తొలి ఏకాదశిని ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యమైన ఉమామహేశ్వరం ఆలయంతో పాటు భోగమహేశ్వరం, కొల్లాపూర్ సోమశిల, వనపర్తి జిల్లా శ్రీరంగనాయకస్వామి, గద్వాల జిల్లా అలంపూర్ జోగుళాంబ ఆలయం, బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

- న్యూస్ నెట్‌వర్క్, ఆంధ్రజ్యోతి


ఉమామహేశ్వర ఆలయ ప్రాంగణంలో కిటకిటలాడుతున్న భక్తులు


అలంపూరులో అమ్మవారిని దర్శించుకోవడానికి క్యూ లైన్‌లో వేచి ఉన్న భక్తులు


కొల్లాపూర్ నియోజకవర్గం సోమశిల వద్ద కృష్ణానదిలో స్నానాలు చేస్తున్న భక్తులు


భోగమహేశ్వరం వద్దనే నిలిపివేసిన వాహనాలు


కృష్ణానది నీటిని తెస్తున్న అర్చకులు

కృష్ణా జలాలతో అభిషేకం

శ్రీరంగాపూర్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండల కేంద్రంలో శ్రీరంగనాయకస్వామి ఆలయంలో తొలి ఏకాదశి సందర్భంగా కృష్ణానది జలాలతో శ్రీరంగనాథునికి ఘనంగా కృష్ణానది జలంతో అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అర్చకులు కృష్ణస్వామి, కిట్టు స్వామి, ఆల య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నల్లమలలో రిటైర్డ్ వాచర్ అదృశ్యం
» పది రోజులుగా లభించని ఆచూకీ
7

స్థానిక సంస్థల ఎన్నికల్లో
కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి
» మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి
7

అందుబాటులోకి రానున్న ఆసుపత్రి?
» అలంపూర్‌చౌరస్తాలో రెండేళ్ల క్రితం నిర్మాణం
» హైకోర్టు ఆదేశాలతో పరికరాల ఏర్పాట్లపై దృష్టి
» 20మంది సిబ్బందిని కేటాయించిన ప్రభుత్వం
7

జర్నలిస్టుల పోరాట పటిమ ప్రశంసనీయం
6
» నివాస గృహాల కోసం సీఎం దృష్టికి తీసుకువెళ్తాం
» ప్రభుత్వం దృష్టికి కొల్లాపూర్‌లో జర్నలిస్టుల దీక్షలు
» టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బసవ పున్నయ్య

పని వదిలి... బడికి పయనం

» ఆపరేషన్ ముస్కాన్ ప్రారంభం

వనపర్తి విద్యా విభాగం, జూలై 6 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లోని నిరుపేదలు ఆర్థిక ఇబ్బందులు, పాఠశాలలు అందుబాటులో లేకపోవడం, అవగాహన రాహిత్యంతో తమ పిల్లలను చిన్న వయసులోనే వివిధ పనులకు పంపిస్తుంటారు. ఇలా పిల్లలు చిన్న వయసులోనే బాల కార్మికులుగా మారకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జనవరిలో ఆపరేషన్ స్మైల్, జూలై నెలలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలు చేపట్టి ఎంతో మందిని బాలకార్మిక వ్యవస్థ నుంచి విముక్తి కల్పిస్తుంది. చిన్నారుల పసి మొగ్గలలో చిరునవ్వును చూడటం కోసం పోలీసు, బాలల సంరక్షణ విభాగం, విద్యా


వనపర్తి జిల్లాలోని ఓ గ్రామంలో పనిప్రదేశంలో బాల కార్మికుల వివరాలు సేకరిస్తున్న అధికారులు

శాఖ, కార్మిక శాఖలు సమన్వయంతో జిల్లావ్యాప్తంగా తనిఖీలు చేపడుతున్నాయి.

● వ్యాపార సముదాయాల్లో సమన్వయంతో తనిఖీలు

తాజాగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమానికి బాల సంరక్షణ విభాగం అధికారులు నడుం బిగించారు. ఈనెల 31వరకు ఈ కార్యక్రమం జరగనుంది. జిల్లావ్యాప్తంగా పోలీసు అధికారి అంజాద్ ఆధ్వర్యంలో ముగ్గురు కానిస్టేబుల్, ఒక మహిళా కానిస్టేబుల్ తనిఖీలు చేపడుతున్నారు. ఈ బృందం నెల రోజుల పాటు వ్యాపార సంస్థలు, ఇటుక బట్టీలు, హోటళ్లు, పరిశ్రమలు, బస్టాండ్, రైల్వే స్టేషన్లు ఇలా చాలా ప్రాంతాల్లో తనిఖీలు చేస్తారు. బిచ్చగాళ్లుగా మారిన చిన్నారులు, వీధి బాలలు, చదువులో డ్రాప్‌అవుట్‌లు, వేధింపులు ఎదుర్కొంటున్న చిన్నారులను గుర్తించి తల్లిదండ్రుల వద్దకు చేర్చుతారు. అదృశ్యమైన చిన్నారుల వివరాలను దర్పణ్ యాప్‌లో నమోదు చేస్తారు. దీంతో వారి ఆచూకీ తెలిసే అవకాశం ఉంది.

● ఇప్పటి వరకు 835 మందికి విముక్తి

చిన్నారులను ఎవరైనా పనిలో పెట్టుకుంటే ముందుగా పోలీసులు సదరు యజమానికి, తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తారు. అప్పటికి వారిలో మార్పు రాకుంటే కేసులు నమోదు చేస్తారు. బాల కార్మికులను గుర్తించి బడిలో చేర్పించడం లేదా వారి తల్లిదండ్రులకు అప్పగించడం, అనాథలైతే చైల్డ్ హోమ్‌లలో చేర్పిస్తుంటారు. కర్మాగారాలలో ఇతర రాష్ట్రాల చిన్నారులు పని చేస్తుంటే వారిని గుర్తించి అక్కడి అధికారులతో మాట్లాడి వారి తల్లిదండ్రులకు అప్పజెప్తారు.

వనపర్తి జిల్లాలో 2017 నుంచి ఇప్పటి వరకు 9సార్లు ఆపరేషన్ స్మైల్, 9సార్లు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలు నిర్వహించి దాదాపు 835 మంది బాల కార్మికులకు విముక్తి కల్పించారు. వీరిలో 125 మంది బాలికలు ఉండగా 710 మంది బాలురు ఉన్నారు.

అమెరికాలో తెలంగాణ పోలీసుకు
గోల్డ్ మెడల్

» హైదరాబాద్ డీజీపీ ఆఫీస్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా కృష్ణారావు విధులు


గోల్డ్ మెడల్ సాధించిన కానిస్టేబుల్ కృష్ణారావు

గోపాల్‌పేట, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : వనపర్తి జిల్లాకు చెందిన హెడ్ కానిస్టేబుల్ అమెరికాలో బంగారు పతకాన్ని సాధించారు. అమెరికాలోని అలబామాలో జరుగుతున్న వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్‌లో తెలంగాణ పోలీసు సత్తా చాటారు. వనపర్తి జిల్లా, గోపాల్‌పేట మండలంలోని బుద్దారం గ్రామానికి చెందిన పసుపుల కృష్ణారావు హైదరాబాద్ డీజీపీ ఆఫీస్‌లో హెడ్ కానిస్టేబులుగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ స్పోర్ట్స్ విభాగం తరఫున ఆయన అమెరికాలో ఇండోర్ రోయింగ్ గేమ్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. ఈ పోటీల్లో 80 దేశాల నుంచి దాదాపు 8,500 మంది పాల్గొన్నారు. 50 ప్లస్ విభాగంలో మన దేశం నుంచి ఇండోర్ రోయింగ్ గేమ్‌లో పసుపుల కృష్ణారావు బంగారు పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా బుద్దారం గ్రామస్థులు ఆయన ఫోన్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా పీర్లకు పూజలు

రాజోలి, జూలై 6 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన రాజోలిలో ఆదివారం హుస్సేన్ సాబ్ పీర్ల పండుగ ఘనంగా నిర్వహించారు. రాజోలిలోని కోటవీధిలో మద్దలబండ హుసేన్ సాబ్, బస్టాండు నందు బోడిచెక్క మసీద్, అచ్చుగట్లవీధి, చిన్నమజీద్, పెద మసీద్ ప్రాంతాల్లో మొహర్రం వేడుకలు సందర్భంగా ఆదివారం భక్తులు పీర్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మతసామరస్యం అనే పదానికి నిలువెత్తు సాక్ష్యం అయిన ఈ పీర్ల పండుగను కులాలకు అతీతంగా హిందూ ముస్లింలు కలిసికట్టుగా జరుపుకుంటున్నారు. సోమవారం మొహర్రం కావడంతో ఆదివారం నుంచే రాజోలి ప్రజలు ఎక్కడ ఉన్నా ఈ పీర్ల పండుగకు కచ్చితంగా ఊరికి వస్తారు. చిన్నమజీద్‌లో పీర్లకు ప్రత్యేకంగా చక్కెర, గంధం, కొబ్బెర గిన్నెలు, వట్టి టెంకాయలు, దట్టీలు, పూల దండలు సమర్పించి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. పీర్ల మసీదు నందు రంగురంగుల విద్యుత్ దీపాలతో కళకళలాడుతూ.. సుగంధమైన సాంబ్రాణి పొగతో ప్రతేక పూజలు నిర్వహించారు. అనంతరం మొహర్రం వేడుక సందర్భంగా రాత్రి 11 గంటల నుంచి మసీదు ముందు అలాయ్ గుంట తవ్వి తాటి మొద్దులను వేసి అగ్నిగుండంలా చేసి, దాని చుట్టూ అందరూ కలిసి తిరుగుతారు. పెద్ద సవారీ కార్యక్రమంలో భాగంగా రాత్రి నుంచి సోమవారం ఉదయం 8 గంటల వరకు గ్రామంలోని ప్రధాన వీధుల


పీర్లకు సుగంధ ధూపంతో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

గుండా పీర్లను ఊరేగింపు చేసిన అనంతరం మసీదులో ప్రతిష్ఠిస్తారు. సాయంత్రం గ్రామ ప్రజలు హిందువులు, ముస్లింలు కలిసి భక్తిశ్రద్ధలతో సుగంధమైన సాంబ్రాణి పొగల మధ్య హోరాహోరీగా తుంగభద్ర నది వరకు తరలించి పీర్లను ఉప సమర్పిస్తారని నిర్వాహకులు తెలిపారు.

పూర్వ వైభవం కోసం..

● చెంచుల ఎదురుచూపులు

- ఇన్‌చార్జి పీవోతోనే 11ఏళ్లుగా నడుస్తున్న ఐటీడీఏ
- అధికారులు, సిబ్బందిని నియమించాలని చెంచుల విన్నపం
- నేడు మన్ననూరులో పర్యటించనున్న రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

పూర్వ వైభవం కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని సున్నిపెంటలో ఉన్న అప్పటి ఐటీడీఏ ఎదురుచూస్తోంది. ఇందుకు సంబంధించి చెంచులు సోమవారం నల్లమల పర్యటనకు వస్తున్న రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి విన్నవించనున్నారు. పలు సమస్యలను ఏకరవు పెట్టనున్నారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పాటైన తర్వాత నాగర్‌కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూరులో ఏర్పాటైన ప్రత్యేక ఐటీడీఏకు పీవోతో పాటుగా పూర్తి అధికార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కోరనున్నారు.

- మన్ననూర్, (ఆంధ్రజ్యోతి)

6



మన్ననూరులోని ఐటీడీఏ కార్యాలయ భవనం

ముఖ గుర్తింపునకు మోక్షమెప్పుడో?

» మండల పరిషత్ కార్యాలయాల్లో హాజరు తప్పనిసరి
» రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 16 నుంచి అమలు చేయాలంటూ ప్రభుత్వం ఆదేశాలు
» గద్వాల జిల్లాలోని 13 మండలాల్లో ఏర్పాటు కాని ఫేస్ రికగ్నైజ్ పరికరాలు
» వీటి ఏర్పాటుతో విధులకు డుమ్మా కొట్టే అధికారులకు చెక్ పెట్టే యత్నం

అయిజ టౌన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : మండల పరిషత్ కార్యాలయాల్లో ముఖ గుర్తింపు హాజరుకు మోక్షమెప్పుడో అని ప్రజలు ఎదురుచూస్తున్నారు. కార్యాలయ సిబ్బంది పనివేళల్లో పారదర్శకత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మండల పరిషత్ కార్యాలయంలో ఫేస్ రికగ్నైజ్ పరికరాలను ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గత నెల 16వ, తేదీనే ఆయా కార్యాలయాల్లో ఈ పరికరాలు ఏర్పాటు చేసి ఆ రోజు నుంచే ముఖ గుర్తింపు హాజరు అమలు చేయాలని ఆదేశించినప్పటికీ నేటికీ కార్యరూపం దాల్చలేదు. గద్వాల జిల్లాలో ఉన్నటువంటి 13 మండలాల్లో ఏ ఒక్క మండలంలో కూడా ఇప్పటి వరకు ఈ పరికరాలను ఏర్పాటు చేయనట్లుగా తెలుస్తుంది.



ధరూరు ఎంపీడీవో కార్యాలయం

డుమ్మాలకు చెక్...

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ, విధులకు ఆలస్యంగా హాజరై, సమయం కంటే ముందే ఇంటికి వెళ్లే ఉద్యోగులకు వీటి ఏర్పాటుతో ఇబ్బందులు కలుగనున్నాయి. వాస్తవంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక కార్యాలయాల్లో పనిచేసే కొందరు ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, ఇష్టారీతిన వ్యవహరిస్తున్న విషయాన్ని చాలామంది ప్రజలు, నాయకులు, నిష్పక్షపాతంగా విధులు నిర్వహిస్తున్న కొందరు ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయటంతోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తున్నది.

త్వరలో పరికరాలు అందజేస్తాం

ప్రతీ మండలంలోని మండల పరిషత్ కార్యాలయాల్లో ముఖ గుర్తింపు హాజరు పరకరాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఇప్పటికే ఆదేశించింది. పరికరాల కొనుగోలుకు సంబంధించి కార్యాచరణ జరుగుతుంది. జిల్లాలోని 13 మండలాల్లో ఎక్కడా ఈ ప్రక్రియ మొదలు కాలేదు. వీలైనంత త్వరగా వీటిని ఏర్పాటు చేస్తాం. ఈ విషయాన్ని కూడా అన్ని మండలాల ఎంపీడీవోలకు ఇప్పటికే తెలియజేశాం.

- నర్సింగరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, గద్వాల

ఒక్కో పరికరానికి రూ.25 నుంచి రూ.30 వేల వరకు ఖర్చు

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.. కానీ ఇందుకు సంబంధించిన పరికరాల కొనుగోలు నిధుల వాడకంపై స్పష్టత ఇవ్వలేదు. గ్రామపంచాయతీలకు, మండల పరిషత్‌లకు పాలక వర్గాలు లేక నిధులు సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఉన్నాయి. ఆయా మండల పరిషత్ కార్యాలయాల రోజువారి నిర్వహణకు కూడా సాధారణ నిధులు లేని పరిస్థితులు ఉన్నట్లుగా కొందరు ఎంపీడీవోలు చెబుతున్నారు. ఈ పరిస్థితిలో ఫేస్ రికగ్నైజ్ పరికరాల కొనుగోలుకు రూ.25 నుంచి రూ.30 వేలు ఎక్కడి నుంచి ఖర్చు చేయాలని ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వమే కొనుగోలు చేసి పంపిణీ చేస్తే బాగుంటుందని పలువురు మండల పరిషత్ అధికారులు కోరుతున్నారు.


ఊట్కూర్‌లో హసన్- హుస్సేన్ పీర్ల ఊరేగింపులో పాల్గొన్న భక్తులు


కోయిలకొండలో పీర్ల ఊరేగింపును తిలకిస్తున్న భక్తులు, ప్రజలు

ముగిసిన మొహర్రం

● ఊట్కూర్, కోయిలకొండలో ఘనంగా వేడుకలు
● తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి తరలొచ్చిన భక్తులు

ఊట్కూర్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట జిల్లాలోని ఊట్కూర్, కోయిలకొండలలో మొహర్రం ఉత్సవాలు ఆదివారం చివరి రోజు కన్నుల పండువగా నిర్వహించారు. పీర్ల సవార్లలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, మొక్కులు తీర్చుకున్నారు. ఊట్కూర్‌లో హసన్, హుస్సేన్ పీర్ల పగలు సవారి తెల్లవారుజామున 5 గంటలకు ప్రారంభమైన గ్రామంలోని వీధుల గుండా తిరుగుతూ 10 గంటలకు తిరిగి పీర్ల మసీదుకు చేరింది. సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైన రాత్రి సవారి 10 గంటల ప్రాంతంలో చెరువు కట్ట అలుగు వద్దకు చేరుకోవడంతో ఉత్సవాలు ముగిశాయి. వేడుకలకు ఉమ్మడి జిల్లాతో పాటు ఇతర రాష్ట్రాల భక్తులు తరలొచ్చారు. దాంతో పీర్ల మసీదు ప్రాంతం శనివారం రాత్రి నుంచే భక్తులతో కిగకిటలాడింది. పొట్టేళ్ల కోసి, మొక్కులు చెల్లించుకున్నారు. కొందరు భక్తులు వెండి ఊయలలు, దట్టీలను, పూల చాదర్లను సమర్పించారు. తమ్ముడు హుస్సేన్ వెంట అన్న హసన్ పీర్లు వెళ్తుండగా దారి పొడవున భక్తులు కాళ్లకు నీళ్లు పోస్తూ దీవెనలు పొందారు. నారాయణ పాఠశాల సమీపంలో పీర్లను ఎత్తే వారి వంశంలో పుట్టిన మగబిడ్డను ఊయ్యలలో వేసి ఊపే ఘట్టం ఆకర్షణగా నిలిచింది. ఈ ఘట్టాన్ని చూడటానికి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆ ప్రాంతం కిక్కిరిసింది. రాత్రి సవారి ఊరేగింపు అనంతరం పెద్ద చెరువు వద్ద ఉత్సవాలు ముగిశాయి. ప్రాణత్యాగం చేసిన హసన్- హుస్సేన్‌లతో పాటు మృతి చెందిన తమ కుటుంబ సభ్యులను తలుచుకుని మహిళలు విలపించారు. చెరువు కట్ట అంచున ఉన్న రోషన్ అలీ దర్గాను భక్తులు దర్శించుకుని ఫాతియాలు ఇచ్చారు. పలువురు రాజకీయ నాయకులు పీర్లను దర్శించుకున్నారు. పులిమామిడి, పెద్దజట్రం, నిడుగుర్తి గ్రామాల్లో సైతం పీర్ల ఉత్సవాలు వైభవంగా జరిగాయి. నారాయణపేట డీఎస్పీ లింగయ్య, మక్తల్ సీఐ రాంలాల్‌తో ఊట్కూర్‌లో భద్రతను పర్యవేక్షించారు.


ఊట్కూర్‌లో బందోబస్తును పరిశీలిస్తున్న డీఎస్పీ లింగయ్య, మక్తల్ సీఐ రాంలాల్

కోయిలకొండలో కోలాహలం

కోయిలకొండలో 9 రోజులుగా నిర్వహించిన మొహర్రం ఉత్సవాలు ఆదివారం ముగిశాయి. తెల్లవారుజామున బీబీ ఫాతిమకు ప్రభుత్వం తరఫున చక్కెర అందించారు. అనంతరం ఊరేగింపు కోసం బీబీ ఫాతిమా పీరును ఖిల్లా నుంచి కిందకు తీసుకొచ్చారు. పాత పోలీస్‌స్టేషన్ వద్ద అగ్నిగుండం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చూసేందుకు భక్తులు శనివారం రాత్రికే చేరుకున్నారు. అగ్నిగుండం కార్యక్రమం పూర్తి కాగానే ఉషన్‌పాష, చాన్‌దూల తోపాటు మండల కేంద్రంలో ప్రతిష్ఠించిన పీర్లు బీబీ ఫాతిమను దర్శించుకొన్నాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఎక్కడ చూసినా మహిళల బీబీ ఫాతిమా బొడ్డెమ్మ పాటలు, అలయ్ ఆటలు కనిపించాయి.

ఆకట్టుకొన్న సవారీలు..

చివరి రోజు పీర్ల సవార్లు ఆకట్టుకొన్నాయి. బీబీ ఫాతిమ భర్త మొగులాలు యుద్ధంలో మృతి చెందిన విషయాన్ని వార్ల గండెల్‌సాబ్ పీరు ఫాతీమా పీరు వద్దకు వచ్చి చెప్పే సందర్భంలో ఫాతిమ పీరు భర్త మరణవార్త చెవులతో వినకూడదని తప్పించుకొని ఖిల్లా గుట్టకు వెళ్లే ఘట్టం ఆకట్టుకొంది. ఉషన్‌పాష, చాన్‌దూల, పారుపల్లి, ఇబ్రహీంనగర్, తెలుగు వీధి పీర్ల సవార్లు డప్పు వాయిద్యాల మధ్య అలరించాయి. ఎస్ఐ తిరుపాజీ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలి

● ఆగస్టు 25, 26వ తేదీల్లో ఏఐయూకేఎస్ రాష్ట్ర ప్రథమ మహాసభలు
● న్యాయవాది దామోదరరావు


మాట్లాడుతున్న ఆహ్వాన సంఘం అధ్యక్షుడు, న్యాయవాది దామోదరరావు

పాలమూరు, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : రైతులను దోపిడీకి గురిచేసే కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా రైతులు పోరాటం చేయాలని ఆహ్వాన సంఘం అధ్యక్షుడు, న్యాయవాది దామోదరరావు పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా యునైటెడ్ కిసాన్ సభ (ఏఐయూకేఎస్) రాష్ట్ర ప్రథమ మహాసభలు ఆగస్టు 25, 26వ తేదీల్లో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవోస్ భవనంలో ఆహ్వాన సంఘం ఏర్పాటు చేశారు. ఏఐయూకేఎస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రంగారెడ్డి, ప్రభాకర్, మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కేజీ రాంచందర్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆహ్వాన సంఘం అధ్యక్షుడిగా న్యాయవాది దామోదరరావును ఎన్నుకున్నారు. ఏఐయూకేఎస్ రాష్ట్ర నాయకులు రాము, సీహెచ్ రాంచందర్, రాజన్న, యాదగిరి, భగవంతు, వెంకటేష్, అరుణ్‌కుమార్, సాంబశివుడు, సలీం, కాశీనాథ్, జయలక్ష్మి, హనుమంతు, కాలేశ్వర్, టీపీటీఎఫ్ నాయకులు దేవేందర్, రామకృష్ణ సీతారం, సుభాష్, సాయిరెడ్డి పాల్గొన్నారు.

పండుగ సాయన్న ఆశయాలు సాధిద్దాం


ధర్మపూర్‌లో పండుగ సాయన్న విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ముదిరాజ్ నాయకులు

పాలమూరు యూనివర్సిటీ, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణలో ఆనాడు దొరలు, భూస్వాములు, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన పండుగ సాయన్నను ఆదర్శంగా తీసుకోవాలి మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పండగ సాయన్న నవల రచయి త, సీనియర్ అడ్వకేట్ బెక్కం జనార్దన్ పేర్కొన్నారు. ఆదివారం పండుగ సాయన్న జయంతిని మండలంలోని ధర్మపూర్‌లో ఏర్పాటు చేసిన పండుగ సాయన్న విగ్రహానికి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, ముదిరాజ్ సహాసభ ఆధ్వర్యంలో పండుగ సాయన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు ప్రభాకర్, కృష్ణ, మైత్రి యాదయ్య, యాదయ్య, వెంకట్‌రాములు, చంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

● నవాబ్‌పేట : పెత్తందారులను ఎదిరించి పేదలకు అండగా నిలిచిన పండుగ సాయన్న ఆశయాలను సాధిద్దామని సింగిల్‌విండో చైర్మన్ మాడెమోని నర్సిములు, మార్కెట్ చైర్మన్ హరలింగం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, వెంకటస్వామి రాజు, నర్సిములు, గోపాల్, సత్యం, ఆనం ద్‌కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతి


పేటలో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు

నారాయణపేట, జూలై 6 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర సమరయోధుడు, జన్‌సంఘ్ నాయకుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతి, మొదటి దళిత ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్‌ల వర్ధంతిని ఆదివారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం పార్టీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్‌కుమార్‌లు మాట్లాడారు. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ అఖండ భారతం కోసం పరితపించి జీవితాంతం కృషి చేశారన్నారు. దేశ మొదటి దళిత ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ దళితుల అభ్యున్నతికి కృషి చేశారని, ఆయన ఆశయ సాధన కోసం నేడు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. బీజేపీ జిల్లా నాయకులు నందునామాజీ, రఘురామయ్యగౌడ్, సిద్ధి వెంకట్రాములు, వెంకటయ్య, నగేష్, గోపాల్‌యాదవ్, సత్యనారాయణ, రమేష్, మొగులప్ప, చేతన్, సైదప్ప, కిరణ్, ఉమాకాంత్ తదితరులున్నారు.

పూర్వ వైభవం కోసం..

● చెంచుల ఎదురుచూపులు

» ఇన్‌చార్జి పీవోతోనే 11ఏళ్లుగా నడుస్తున్న ఐటీడీఏ
» అధికారులు, సిబ్బందిని నియమించాలని చెంచుల విన్నపం
» నేడు మన్ననూరులో పర్యటించనున్న రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

మన్ననూర్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని సున్నిపెంటలో ఉన్న అప్పటి ఐటీడీఏలో ఉన్న విధంగా ప్రస్తుతం పూర్వ వైభవం తీసుకురావాలని ఆదివాసీ చెంచులు ఎదురుచూస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత నాగర్‌కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూరులో ఏర్పాటైన ప్రత్యేక ఐటీడీఏకు పీవోతో పాటుగా పూర్తి అధికార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. సోమవారం అమ్రాబాద్ మండలం మన్ననూరులో చెంచులకు ఇందిరమ్మ పథకం ప్రొసీడింగ్ పత్రాల పంపిణీతో పాటుగా ఇతర అభివృద్ధి పనుల ప్రారంభానికి రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన దృష్టికి స్థానిక ఆదివాసీ చెంచులు పలు సమస్యలను విన్నవించి, ప్రభుత్వం ద్వారా పరిష్కారం చేసుకుందామని ఆశతో ఉన్నారు.

సమస్యలివిగో..

2014లో ఐటీడీఏ ఏర్పాటైన తర్వాత దీనిని మన్ననూరుకు తీసుకువచ్చినా రెగ్యులర్ పీవోను నియమించలేదు. ఇన్‌చార్జి పీవోతోనే నడిపిస్తున్నారు. ఒకే ఒక సీనియర్ అసిస్టెంట్‌తో కార్యాలయాన్ని నెట్టుకొస్తున్నారు. ఐటీడీఏలో విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి తదితర అనుబంధ శాఖ ల అధికారులను నియమించాల్సి ఉంది. మన్ననూరుకు ఐటీడీఏ రాక ముందు మాడా కార్యాలయం ఉండేది. మాడాను జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయంగా మార్చారు. మన్ననూరులో కార్యాలయం ఉండగా అధికారులు మాత్రం జిల్లా కలెక్టరేట్‌లోని ఓ భవనం నుంచి గడిచిన మూడేళ్లుగా విధులు నిర్వహిస్తున్నారు. కార్యాలయాన్ని మన్ననూరులోనే నిర్వహించాలని చెంచు గిరిజనులు పలు మార్లు విన్నపించినా ఉన్నతాధికారులెవ్వరూ పట్టించుకోవడం లేదు. ఉమ్మడి ఏపీలోని ఐటీడీఏలో చెంచు గిరిజనులకు ట్రైకార్ ద్వారా ప్రత్యేక సబ్సిడీ రుణ సౌకర్యం, కాడెద్దుల పంపిణీ పథకం, సబ్సిడీ విత్తనాలు, వ్యవసాయ పరికరాల పంపిణీ పథకాలు ఉండేవి. ఇప్పుడవేవీ అమలు జరుగడం లేదని చెంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నేడు నల్లమలలో మంత్రుల పర్యటన

నాగర్‌కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూరులో రాష్ట్ర రెవెన్యూ , గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. మంత్రి సోమవారం ఉదయం 8గంటలకు హైదరాబాద్‌లోని తన నివాసం నుంచి బయలుదేరి ఉదయం 10:30 గంటలకు మన్ననూరు మృగవాణి గెస్ట్‌హౌస్‌కు చేరుకుంటారన్నారు. అక్కడే రెవెన్యూ అంశాలపై అధికారులతో చర్చిస్తారన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో కలిసి అమ్రాబాద్ పీడబ్ల్యూడీ రోడ్డు, గిరిజన భవనం ప్రహరీ నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారన్నారు. అనంతరం ఆదివాసీ చెంచు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రొసీడింగ్ పత్రాలను అందజేస్తారని తెలిపారు. ఈ పర్యటనలో రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొంటారని తెలిపారు.



నాగర్‌కర్నూలుకు మార్చిన డీటీడీవో కార్యాలయ బోర్డు మన్ననూరులో..

చెంచులను గతంలో ఐటీడీఏ పాలకమండలిలో సభ్యులుగా చేర్చుకొని సమావేశాలు ఏర్పాటు చేసి అభివృద్ధి పథకాలు అమలు చేసేవారు. అనారోగ్యంతో తీవ్ర అస్వస్థతో బాధపడుతున్న చెంచులకు నిమ్స్‌కు తరలించి ప్రత్యేక వైద్య సదుపాయాలు కల్పించే వారు. ఇప్పుడా సౌకర్యం లేదని చెంచులు వాపోయారు.

సోమవారం పర్యటించే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ద్వారానైనా తమ సమస్యలకు పరిష్కారం దొరికి మన్ననూరు ఐటీడీఏకు రెగ్యులర్ పీవోతో పాటుగా, పూర్తి స్థాయి అధికార యంత్రాంగాన్ని నియమించి ఐటీడీఏకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్వపు వైభవాన్ని తీసుకువస్తుందని స్థానిక చెంచులు ఆశలు పెట్టుకుంటున్నారు.

ఐటీడీఏ ద్వారా రాజీవ్ యువ వికాసం రుణాలివ్వాలి

గత 10ఏళ్ల క్రితం నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో చెంచులకు ప్రత్యేక సబ్సిడీ రుణ సదుపాయం ఉండేది. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఐటీడీఏకు ప్రత్యేక యూనిట్లను కేటాయించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. జిల్లా కేంద్రంలో నడుస్తున్న డీటీడీవో కార్యాలయాన్ని మన్ననూరులోనే నిర్వహించాలి

- దాసరి రాజేంద్ర ప్రసాద్, చెంచు సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు

జర్నలిస్టుల పోరాట పటిమ ప్రశంసనీయం

» నివాస గృహాల కోసం సీఎం దృష్టికి తీసుకువెళ్తాం
» ప్రభుత్వం దృష్టికి కొల్లాపూర్‌లో జర్నలిస్టుల దీక్షలు
» టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బసవ పున్నయ్య


కొల్లాపూర్‌లో జర్నలిస్టుల రిలే దీక్ష శిబిరంలో మాట్లాడుతున్న టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య

కొల్లాపూర్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : కొల్లాపూర్‌లో రెండు వారాలుగా ప్రభుత్వపరంగా నివాస స్థలాలు, గృహాల కోసం ఉద్యమిస్తున్న జర్నలిస్టుల పోరాట పటిమ ప్రశంసనీయమని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బసవ పున్నయ్య అన్నారు. కొల్లాపూర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ఇళ్లు, ఇళ్ల స్థలాల కోసం టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ కృష్ణ, జిల్లా అధ్యక్షుడు రామచంద్రం, నియోజకవర్గ కన్వీనర్ జలకం మద్దిలేటి, జిల్లా నాయకులు ఎస్పీ మల్లికార్జున్ సాగర్, సీనియర్ జర్నలిస్టులు కురుమయ్య, కారంగి గోవిందు, కళ్లెపు భాను ప్రకాష్, రామకృష్ణ, కేశవులు, నరేష్, రాము, మల్లేష్ తదితరులు 12వ రోజు ఆదివారం దీక్షలు కొనసాగించారు. దీక్షలకు టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బసవ పున్నయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్, రాష్ట్ర కార్యదర్శి జగదీశ్వర్ మద్దతు ప్రకటించారు. బసవ పున్నయ్య మాటాడుతూ రాష్ట్రంలో, జిల్లా, నియోజకవర్గాలు, మండలాల్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పి గతంలో ఉన్న ప్రభుత్వాలు, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రకటించిందన్నారు. అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డుల విషయంలో సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని, రైల్వే పాసుల కోసం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని చాలా సందర్భాల్లో కలిసి వినతిపత్రాలు ఇచ్చామని, జర్నలిస్టుల పక్షాన ధర్నాలు చేపట్టామని గుర్తు చేశారు. పోరాటాలతోనే సమస్యలు ప్రభుత్వాలకు తెలియజేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాజశేఖర్, రాష్ట్ర కార్యదర్శి జగదీశ్వర్, గౌడ సంఘం జిల్లా నాయకులు చందన్‌గౌడ్, ప్రముఖ న్యాయవాది నిరంజన్, మాదిగ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు కారంగి నరసింహ, వివిధ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

డీడీలు కట్టిన రైతులకు విద్యుత్ కనెక్షన్లు

» విద్యుత్ శాఖ ఎస్ఈ సీహెచ్ బాలరాజు

కందనూలు, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో డీడీలు కట్టిన రైతులకు సీనియార్టీ ప్రకారం విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎస్ఈ సీహెచ్ బాలరాజు ఆదివారం తెలిపారు. నాగర్‌కర్నూల్ డివిజన్‌లోని కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని రైతులు డీడీలు కట్టిన వారందరికీ విద్యుత్ కనెక్షన్లతో పాటు అన్ని రకాల పరికరాలు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. 11కేవీ పనులు పూర్తైన వెంటనే ట్రాన్స్‌ఫార్మర్లు బిగించి రైతులకు కనెక్షన్లు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. కరెంటు కనెక్షన్ కోసం డీడీలు కట్టిన రైతులకు మెటీరియల్ ఎప్పటికప్పుడు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత సంవత్సరంలో కొల్లాపూర్ నియోజకవర్గంలో 148 ట్రాన్స్‌ఫార్మర్లు బిగించినట్లు ఆయన తెలిపారు. 200 ట్రాన్స్‌ఫార్మర్లు బిగించడానికి సిద్ధంగా ఉన్నాయని ఆయన తెలిపారు. డీఈ శ్రీధర్‌శెట్టి మాట్లాడుతూ 11కేవీ పనులు కొనసాగుతున్నాయని, పూర్తయిన వెంటనే రైతులకు అందజేస్తామని తెలిపారు.

తగ్గిన భక్తుల రద్దీ

పెద్దకొత్తపల్లి, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం నాయినోనిపల్లి మైసమ్మ దేవత దర్శనం కోసం ఈ ఆదివారం భక్తుల రద్దీ తగ్గింది. ఉమ్మడి పాలమూరు జిల్లా నలుమూలల నుంచే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఈ ఆదివారం భక్తుల రద్దీ తగ్గింది. తొలి ఏకాదశి ఉండటంతో భక్తులు తగ్గారు. భక్తుల నుంచి టి కెట్ల ద్వారా రూ.17,020, హుండీ ద్వారా రూ. 66,685, మొత్తం 830,75 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, ఈవో రామేశ్వర్‌శర్మ తెలిపారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకలు


నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సంతబజారులో ఊరేగిస్తున్న పీర్లు

నాగర్‌కర్నూల్ టౌన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన మొహర్రం పర్వదిన వేడుకలను ఆదివారం జిల్లా వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సంతబజారు, నాగనూలు, ఎండ్లబెట్ల, దేశిటిక్యాల, ఉయ్యాలవాడ తదితర ప్రాంతాల్లో వారం రోజులుగా పూజలందుకున్న పీర్లు ఆదివారం సాయంత్రం భక్తుల కోలాహలం మధ్య నిమజ్జనానికి తరలించారు. పట్టణంలోని సంతబజారులో ఏర్పాటు చేసిన పీర్లు చివరి రోజు ఆదివారం తెల్లవారుజాము నుంచి బ్యాండు మేళా, డప్పు చప్పుళ్లతో ఇంటింటికి తిరిగి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఆరు గంటలకు సంతబజారుకు ఊరేగింపుగా వచ్చిన పీర్లను మతాలకు అతీతంగా దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పీర్ల వద్ద బ్యాండ్ మేళాకు యువత నృత్యాలతో సందడి చేశారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

» జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి

ఊర్కొండ, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి అన్నారు. మండలంలోని తిమ్మన్నపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు శేఖర్ నాయనమ్మ బాలమ్మ మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా రాచాలపల్లి గ్రామానికి చెందిన మాడ్గుల రాజు ఆదివారం ఆత్మహత్య చేసుకోవడంతో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నిరంజన్‌గౌడ్, నాయకులు అరవింద్‌గౌడ్, దివాకర్‌గౌడ్, మహేందర్, చిన్నా తదితరులు ఉన్నారు.

పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంటు విడుదల చేయాలి

నాగర్‌కర్నూల్ టౌన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంటు, స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం సిబ్బందికి ఎస్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తారాసింగ్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఆర్థికంగా ఉండగా నిలిచేందుకు ఫీజు రీయింబర్స్‌మెంటు చెల్లించడమనేది రాజ్యాంగ బద్ధ హక్కు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆరేళ్లుగా పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 18 నెలలు గడుస్తున్నా విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో విఫలం చెందిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ చెల్లించాలని ఆయన కోరారు. ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్, బన్నీ, అఖిలాష్, ఉదయ్ అనిరుద్ తదితరులు పాల్గొన్నారు.

సీఏలో ప్రతిభ కనబరిచిన మోహన్



మానవపాడు, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఛార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) ఆదివారం ప్రకటించిన సీఏ ఫైనల్ ఫలితాల్లో మానవపాడు గ్రామానికి చెందిన కురువ కృష్ణ కుమారుడు మోహన్ జాతీయ స్థాయిలో ర్యాంక్ సాధించినట్లు కుటుంబీకులు తెలిపారు. అఖిల భారత స్థాయిలో కేవలం 50 ర్యాంకులు మాత్రమే ప్రకటిస్తారని, వాటిలో మోహన్ 26వ ర్యాంక్ సాధించడం గౌరవంగా ఉందని, రైతు కుటుంబంలోని మోహన్ ర్యాంక్ సాధించడం సంతోషంగా ఉందని గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

క్రైం కార్నర్

రైలులో నుంచి కిందపడి వ్యక్తికి గాయాలు

అలంపూరుచౌరస్తా, జూలై 6 (ఆంధ్రజ్యోతి): ఉండవల్లి మండలంలోని జోగుళాంబ రైల్వేహాల్ట్ సమీపంలో రైలులో నుంచి కింద పడి ఓ ప్రయాణికుడు గాయాలపాలయ్యాడు. మహబుబ్‌నగర్ జిల్లా నవాబుపేట మండలం, కారుకొండ గ్రామానికి చెందిన నరేందర్, గ్రామస్థులతో కలిసి తిరుపతికి పయనమయ్యాడు. ఆదివారం వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కారు. పోతులపాడు స్టేషన్ జోగుళాంబ హాల్ట్ మధ్య రైలు ప్రయాణిస్తుండగా వాకిలి వద్ద కూర్చున్న నరేందర్ నిద్రమత్తులోకి జారుకుని కిందపడిపోయాడు. దీంతో కాసేపు రైలు ఆగిపోయింది. సమాచారం అందుకున్న 108 సిబ్బంది అక్కడికి చేరుకుని కర్నూలు ఆసుపత్రికి తరలించారు. స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

రోడ్డు ప్రమాదంలో మరో వ్యక్తికి..

తిమ్మాజిపేట, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండల శివారులోని పెట్రోల్ బంక్ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలయ్యాయి. మండలంలోని గుడ్ల నర్వ గ్రామానికి చెందిన సుదర్శన్ వ్యక్తి తిమ్మాజిపేటకు వచ్చి తిరుగు ప్రయాణంలో ఆటోను ఢీకొట్టాడు. సమాచారం అందుకున్న కానిస్టేబుళ్లు శ్రీను నాయక్, రమేష్ ఘటనా స్థలానికి వెళ్లి గాయపడిన సుదర్శన్‌ను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందించారు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా ఆసుపత్రికి వచ్చిన వారికి అతనిని అప్పజెప్పారు.

కేజీబీవీ విద్యార్థినికి అస్వస్థత

దామరగిద్ద, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : నారాయణపేట జిల్లా దామరగిద్ద కేజీబీవీ బాలికల విద్యాలయంలో విద్యార్థిని హరిత శుక్రవారం అస్వస్థతకు గురైంది. సమాచారం అందుకున్న వత్తుగుండ్ల గ్రామానికి చెందిన తల్లిదండ్రులు ఆదివారం నారాయణపేటలో ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించారు. కాగా కేజీబీవీలో మరి కొంతమంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు తెలిసింది. ఈ విషయమై కేజీబీవీ ప్రత్యేకాధికారి స్వాతి మాట్లాడుతూ కొంత మందికి స్వల్ప జ్వరం రావడంతో ట్యాబ్లెట్లు ఇవ్వడంతో తగ్గిందని చెప్పారు. అస్వస్థతకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటామని చెప్పారు.

రాచూరులో వ్యక్తిపై కత్తితో దాడి

వెల్దండ, జూలై 6 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలోని రాచూరు గ్రామంలో శనివారం రాత్రి ఏపీలోని విశాఖపట్నానికి చెందిన చిలకమర్తి బాలసుబ్రమణ్యంపై ఓ వ్యక్తి కత్తితో పొడిచి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళితే.. కొద్దిరోజుల క్రితం గ్రామానికి చెందిన దంపతులకు హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చిలకమర్తి బాలసుబ్రమణ్యం పరిచయం అయ్యాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి బాలసుబ్రమణ్యంను దంపతులు తమ స్వగ్రామమైన రాచూరుకు పిలిపించారు. దీంతో గ్రామానికి వచ్చిన బాలసుబ్రమణ్యం రాత్రి పడుకున్న అనంతరం నీవు నా భార్య కోసమే వచ్చావని, వివాహేతర సంబంధం కలిగి ఉన్నావని ఆరోపిస్తూ ఇంట్లో ఉన్న కత్తితో భర్త దాడిచేసి మూడు చోట్ల గాయపరిచాడు. దీంతో బాలసుబ్రమణ్యం తీవ్ర గాయాలతో తప్పించుకోగా గ్రామస్థులు కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు.బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో కేసునమోదు చేసినట్లు ఎస్ఐ కురుమూర్తి తెలిపారు.

గుప్త నిధుల కోసం పొలాల్లో తవ్వకాలు



పొలంలో తవ్విన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న రైతులు

కోడేరు, జూలై 6, (ఆంధ్రజ్యోతి): గుప్త నిధుల కోసం గుర్తు తెలియని వ్యక్తులు పొలాల్లో తవ్వకాలు జరపడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండల కేంద్రంలో ఎత్తం గట్టు సమీపంలో ఉన్న శనివారం రాత్రి వట్టెల బాలస్వామి పొలంలో గుప్త నిధుల కోసం తవ్వకాలు చేశారు. సమీపంలో నిమ్మకాయలు, అగరబత్తులు, కుంకుమ, పసుపు ఇతర వస్తువులను వేసి తవ్వకాలు ప్రారంభించినట్లు రైతు వట్టెల బాలస్వామి తెలిపారు. మూడు రోజుల కింద గుర్తు తెలియని వ్యక్తులు పొలాల చుట్టూ తిరిగినట్లు గమనించామని తెలిపారు. వారిలో ఒకరు గ్రామానికి చెందిన వారు కావడంతో వారిని పట్టించుకోలేదన్నారు. ఈ విషయమై మాకు ఎలాంటి సమాచారం లేదని ఎస్ఐ జగదీశ్వర్ తెలిపారు.

నల్లమలలో రిటైర్డ్ వాచర్ అదృశ్యం

» పది రోజులుగా లభించని ఆచూకీ

మన్ననూర్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): నల్లమల అభయారణ్యా ప్రాంతంలోని అప్పాపూర్ పెంటకు చెందిన చెంచు గిరిజనుడు రిటైర్డ్ అటవీ టైగర్ ప్రొటెక్షన్ వాచర్ తోకల మల్లయ్య అడవిలో పది రోజుల క్రితం అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు ఆదివారం తెలిపారు. జూన్ 26న ఉదయం మల్లయ్య తనతో పాటుగా పెంపుడు కుక్కను వెంట పెట్టుకొని అప్పాపూర్ సమీపంలోని అడవిలోకి వెళ్లాడు. రెండు రోజుల తర్వాత కుక్క మాత్రమే పెంటకు తిరిగి రావడంతో అడవిలో ఎక్కడో చిక్కిపోయాడని భావించిన సహచర చెంచులు వెతికినా ఆచూకీ తెలియరాలేదు. మల్లయ్య తప్పిపోయిన విషయమై పోలీసులతో పాటుగా, అటవీ శాఖ అధికారులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు.

అందుబాటులోకి రానున్న ఆసుపత్రి?

» అలంపూర్‌చౌరస్తాలో రెండేళ్ల క్రితం నిర్మాణం

» హైకోర్టు ఆదేశాలతో పరికరాల ఏర్పాట్లపై దృష్టి

» 20మంది సిబ్బందిని కేటాయించిన ప్రభుత్వం



అలంపూరు చౌరస్తాలో నిర్మాణం పూర్తయిన వంద పడకల ఆసుపత్రి

అలంపూరు చౌరస్తా, జూలై 6 (ఆంధ్రజ్యోతి): జోగుళాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్‌చౌరస్తాలో రెండేళ్ల క్రితం నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న వంద పడకల ఆసుపత్రి త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో రూ.21కోట్లతో 20నెలల్లో పనులు పూర్తి చేశారు. పనులు పూర్తయ్యాక గడిచిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు 2023 అక్టోబర్‌లో అప్పటి మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే అబ్రహం, పలువురు నాయకులు కలిసి ఆసుపత్రిని ప్రారంభించారు. దీంతో చెంతనే మెరుగైన వైద్యం అందుతుందని అలంపూర్ నియోజకవర్గ ప్రజలు ఆశపడ్డారు. నాటి నుంచి నేటి వరకు ప్రజలు ఎదురు చూడటం తప్పా కొత్త ఆసుపత్రి వినియోగంలోకి రాలేదు. కాగా హైకోర్టు ఆదేశాలతో త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానున్నదని అధికారులు చెబుతున్నారు.

ఆసుపత్రి కోసం ఆది నుంచి ఆందోళనలే..

వంద పడకల ఆసుపత్రి మంజూరు దగ్గర నుంచి నేటి వరకు ఆందోళనల పర్వం నడుస్తూనే ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో మెరుగైనవైద్యం కోసం నడిగడ్డ ప్రజలు పొరుగున ఉన్న కర్నూలును ఆశ్రయించేవారు. స్వరాష్ట్రం ఏర్పడ్డాక మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు వెళ్తే అక్కడి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది పట్టిపట్టనట్లు వ్యవహరించడంపై నడిగడ్డ ప్రజలకు మెరుగైన వైద్యం కరువైంది. ఈ అభ్యర్థనలను దృష్టిలో ఉంచుకుని అప్పటి ఎమ్మెల్యే అబ్రహం చొరవ తీసుకుని వందపడకల ఆసుపత్రి నిర్మాణం కోసం రూ.21కోట్లు మంజూరు చేయించారు. మొదట అలంపూరు పట్టణంలో నిర్మించాలని ప్రజల నుంచి డిమాండ్లు వచ్చాయి. అయితే దేశంలోనే అతిపెద్ద 44వ జాతీయ రహదారి ఉండటంతో నియోజకవర్గ ప్రజలకే కాక రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులకు కూడా త్వరితగతిన చికిత్స అందించవచ్చన్న ఉద్దేశ్యం, భవిష్యత్‌లో ఇదే ఆసుపత్రి ట్రామాకేర్ సెంటర్‌గా అభివృద్ధి పరిచేందుకు ఆవసరమైన వనరులు ఉండటంతో అలంపూర్ చౌరస్తాలో నిర్మించేందుకు ప్రభుత్వం మొగ్గు చూపింది. ప్రస్తుత బీఆర్ఎస్ ఎమ్మెల్యే విజయుడు అసెంబ్లీలో, ఎమెల్సీ చల్లా మండలిలో ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులో తేవాలని డిమాండ్ చేశారు. చివరికి బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ప్రజాప్రయోజనవ్యాజ్యం కింద హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో న్యాయస్థానం ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రెండువారాల్లో సమాధానం ఇవ్వాలని వారంరోజుల క్రితం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. దీంతో ప్రభుత్వ యంత్రాంగంలో కదలిక మొదలైంది. ఇప్పటికే ఆసుపత్రి నిమిత్తం 20 మంది సిబ్బందిని కేటాయించారు. ఇందులో 8 మంది ప్రతీ రోజు డ్యూటీ నిమిత్తం వచ్చి వెళ్తున్నారు.

గతంలో సామగ్రి చోరీ

ఆసుపత్రి నిర్మాణం పూర్తయిన వెంటనే గత ప్రభుత్వం ఆవసరమైన సామగ్ని కొన్నివారాల్లోనే ఆసుపత్రికి చేర్చింది. ఏళ్లు గడిచిపోతున్న వినియోగంలో లేకపోవడంతో ఆ ప్రాంతమంత ఆకతాయిలకు అడ్డాగా మారింది. కొందరు దుండగులు పలుమార్లు ఆసుపత్రికి ఉన్న గ్రిల్స్ తొలగించి విలువైన సామగ్రిని దొంగిలించారు. ఈ విషయంపై ఆసుపత్రి ఇన్‌చార్జి డాక్టర్ సయ్యద్‌బాష ఉండవల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి జిల్లా అధికారులు నలుగురు సిబ్బందిని నియమించి కాపలా కాస్తున్నారు.

ప్రారంభానికి మరో రూ.కోటి అవసరం

ఇప్పటికిప్పుడు ఆసుపత్రిని వినియోగంలోకి తేవాలంటే కనీస సిబ్బంది అవసరం. ప్రస్తుతం గైనకాలజిస్ట్‌లు ఐదుగురు, ఫిజీషియన్ ఇద్దరు, చిన్నపిల్లల డాక్టర్లు ఐదుగురు, ఎంబీబీఎస్ ఆరుగురు, పీడీయాట్రిక్స్ డాక్టర్లతో పాటు శానిటేషన్ సిబ్బంది 30మంది, సిస్టర్లు 15మంది, ల్యాబ్ టెక్నీషియన్, ఎక్స్‌రే సిబ్బంది, ఎంఎన్‌వోస్, ఎఫ్ఎన్‌వోలు ముగ్గురేసి చొప్పున సుమారు వందమంది సిబ్బంది ఉండాలి. సిబ్బందితో పాటు ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్‌లో మత్తుపరికరాలు, ఆటోక్లేవ్ పరికరాలు, కంప్యూటర్లు, ప్రింటర్లు, పల్స్ బీపీ మానీటర్‌లు, మార్చురిలో చాంబర్స్ ఏర్పాటుతో పాటు డోర్స్ మరమ్మతులు, రెయిన్ ఒపెన్ టు స్కైతో వర్షం వస్తే నేరుగా వర్షం నీరు కిందపడుతుంది మరమత్తులు చేయించాల్సి ఉంది. వీటన్నింటికి సుమారు రూ. కోటి వరకు నిధులు అవసరమని తెలుస్తుంది.

ఈ నెలలో ప్రారంభం కావచ్చు



అలంపూరుచౌరస్తాలో నిర్మించిన వంద పడకల ఆసుపత్రి ఈ నెలలోనే వినియోగంలోకి రావచ్చు. ఇందుకోసం ప్రస్తుతం 20మంది సిస్టర్లను పంపారు. వారిలో 8 మంది విధులకు హాజరవుతునారు. మిగతా వారు గద్వాల, అలంపూరు ఆసుపత్రులలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఇంకా అవసరమైన సిబ్బందిని, మరికొన్ని పరికరాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సి ఉంది. త్వరితగతిన ఆసుపత్రిని వినియోగంలోకి తెచ్చేందుకు ఉన్నతాధికారులు సన్నాహాలు చేస్తున్నా రు.

\- రమేష్‌చంద్ర, ఆసుపత్రి ఇన్‌చార్జి డాక్టర్

ప్రాణాలు పోతున్నాయి



స్థానికంగా మెరుగైన ఆసుపత్రి, వైద్యులు లేక అత్యవసర పరిస్థితిలో కర్నూలు, హైదరాబాద్ వెళ్లాల్సి వస్తుంది. ప్రాణాపాయస్థితిలో సమయానికి చికిత్స అందాక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య ఇంకా ఎక్కువ ఉంది. ఆసుపత్రిని వెంటనే ప్రజలకు అందుబాటులోకి తేవాలి.

\- రాముడు, కలుకుంట్ల గ్రామం, మానవపాడు

పెద్దవాగు నుంచి ఇసుక పోనివ్వం

» తీర్మానించిన గ్రామస్థులు



మాగనూరులో సమావేశమైన రైతులు, నాయకులు

మాగనూరు, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : నారాయణపేట జిల్లా మాగనూరు మండల కేంద్రంలోని 167వ జాతీయ రహదారి బ్రిడ్జి వద్ద ఉన్న ఇసుకను కన్‌స్ట్రక్షన్ కంపెనీకి ఇవ్వబోమని గ్రామస్థులు, రైతులు, నాయకులు ఆదివారం హైస్కూల్ వద్ద సమావేశమై ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకానికి అవసరమైన పైపులను తయారు చేసేందుకు మక్తల్ మండలం కాచువారు శివారులో ఉన్న కన్‌స్ట్రక్షన్ కంపెనీకి ఇసుక అవసరమున్నదని యజమానులు రెవెన్యూ, పోలీస్ శాఖల ద్వారా ఇసుకను తరలించాలనే ఉద్దేశంతో ఉన్నారని మండిపడ్డారు. అధికారులకు విషయం వివరించినా పట్టించుకోకుండా ఏకపక్షంగా ఇసుక అక్రమ రవాణాకు సహకరిస్తుండటం ఎంత వరకు సమంజసమని తెలిపారు. సమావేశంలో ఆనంద్‌గౌడ్, నరసింహారెడ్డి, కృష్ణయ్య, నారాయణరెడ్డి, ఆంజనేయులు, భాస్కర్, గడ్డం నరేష్, దండు బసవరాజ్, బాల్‌దాసు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

» మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి




పార్టీలో చేరిన వారితో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ కార్యాలయంలో సాయి ప్రసాద్ యాదవ్ తన అనుచరులతో పార్టీలో చేరారు. వారికి నిరంజన్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అబద్దాల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఆ పార్టీలో ఉన్న కిందిస్థాయి నాయకులు, కార్యకర్తలే విమర్శిస్తున్నారని తెలిపారు. ఒకటి, రెండు హామీలకు కూడా అడ్డగోలు నిబంధనలు పెట్టి పేదలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. కల్యాణలక్ష్మికి తులం బంగారం, రూ.4వేలు పెన్షన్, కౌలు రైతులకు భరోసా, మహిళలకు రూ.2,500 వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తీరును ఎండగట్టాలని గుర్తు చేశారు. జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, కురుమూర్తి యాదవ్, మాణిక్యం, నాగన్న యాదవ్, కుమార్ యాదవ్, రాము పాల్గొన్నారు.

కోయిల్‌సాగర్‌కు పెరుగుతున్న నీటిమట్టం

దేవరకద్ర, జూలై 6 (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లాలోని దేవరకద్రలోని కోయిల్‌సాగర్ ప్రాజెక్టులోకి జూరాల నీరు వచ్చి చేరడంతో జలకళ సంతరించుకుంది. ప్రాజెక్టు పూర్తి నిల్వ సామర్థ్యం 32.5 అడుగులు కాగా ఆదివారం సాయంత్రం నాటికి 23 అడుగులకు చేరింది. మరో 9.5 అడుగులు నీరు వచ్చి చేరితే పూర్తి స్థాయిలో నిండుతుంది. నీరు వచ్చి చేరడంతో ఆయకట్టుదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టు కింద రైతులు వరి పంటలను సాగు చేసుకుంటున్నారు.



కోయిల్‌సాగర్‌లో నిల్వ ఉన్న నీరు

సుంకేసులకు 65వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

రాజోలి : జోగుళాంబ గద్వాల జిల్లా రాజోలి శివారులోని సుంకేసుల డ్యాంకు ఆదివారం వరద రావడంతో అధిక సంఖ్యలో సందర్శకులు వచ్చారు. ఉదయం డ్యాంకు ఎగువ నుంచి 72 వేల క్యూసెక్కులు వస్తుండటంతో 17 గేట్ల ద్వారా 61వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. సాయంత్రం వరద కాస్త తగ్గి 65,200 క్యూసెక్కులు వస్తుండటంతో దిగువకు 67,200 క్యూసెక్కుల వరదను దిగువకు వదిలేస్తున్నట్లు డ్యాం జేఈ స్వామి తెలిపారు. డ్యాం గరిష్ట నీటిమట్టం 292 మీటర్లు కాగా, ప్రస్తుతం 290.50 మీటర్లు నీటిమట్టం నమోదైంది.

పెంపుడు జంతువులతో మనస్సుకు ఉల్లాసం



కుక్కకు టీకా వేస్తున్న జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి మధుసూదన్‌గౌడ్

పాలమూరు, జూలై 6 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ జునోసిస్ దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలో కుక్కలు, ఇతర పెంపుడు జంతువులకు ఉచితంగా టీకాలు వేశారు. పెంపుడు జంతువుల ఆరోగ్యం కోసం పశువైద్యుల సూచనలు పాటించాలని జిల్లా పశువైద్య, పశుసంవర్ధక అధికారి మధుసూదన్‌గౌడ్ సూచించారు. ప్రతీ ఏడాది జూలై 6వ తేదీన ప్రపంచ వ్యాప్తంగ జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధుల దినోత్సవం పాటిస్తారని తెలిపారు. బ్యాక్టీరియా, వైరస్‌లు, శిలీంద్రాలు ద్వారా, పశువుల ఉత్పత్తుల ద్వారా మానవులకు వ్యాధులను తీసుకెళ్తాయని వివరించారు. పెంపుడు కుక్కలు, పిల్లులు పెంచుతున్న ప్రతీ యజమాని ఏడాదికి ఒకసారి యాంటీ రేబిస్ టీకాలు విధిగా వేయించాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని పశువైద్య కేంద్రంలో 200 పశువులకు రేబిస్ టీకాలు టీకాలు వేసినట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి టోర్నీలో విజేతగా నిలవాలి

» జిల్లా క్రీడాకారులు రంజి జట్టుకు ఎదగాలి

» జిల్లా క్రికెట్ సంఘం చీఫ్ ప్యాట్రన్ మనోహర్‌రెడ్డి



ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్టుతో ఎండీసీఏ చీఫ్ ప్యాట్రన్ మనోహర్‌రెడ్డి, సెక్రటరీ రాజశేఖర్ తదితరులు

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నీలో ఉమ్మడి జిల్లా జట్టు విజేతగా నిలవాలని జిల్లా క్రికెట్ సంఘం చీఫ్ ప్యాట్రన్ మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం నుంచి హైదరాబాద్‌లో జరగనున్న హెచ్‌సీఏ 2డే లీగ్ టోర్నీలో పాల్గొనే ఉమ్మడి జిల్లా జట్టు తరలివెళ్లింది. ఆదివారం బోయపల్లి సమీపంలో గల ఎండీసీఏ మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడాకారులకు ప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ 2డే లీగ్‌లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ చాటాలని, రంజి జట్టుకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. జిల్లా క్రికెట్ సంఘం ప్రధాన కార్యదర్శి ఎం. రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహించేందుకు జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో 2డే, వన్‌డే టోర్నీ నిర్వహించామన్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు తుది జట్టుకు ఎంపిక చేశామని తెలిపారు. అనంతరం జట్టు క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు అందజేశారు. కార్యక్రమంలో సురేష్‌కుమార్, కృష్ణమూర్తి, అబ్దుల్లా, ముక్తార్ పాల్గొన్నారు.

జట్టు వివరాలు..

ఏ.శ్రీకాంత్(కెప్టెన్), అబ్దుల్‌రాఫె బిన్ అబ్దుల్లా, మహ్మద్ షాదాబ్‌అహ్మద్, మహ్మద్ ముఖిదుద్దీన్, జయసింహ, కే.శ్రీకాంత్, బీ.అక్షయ్, బీ.సంజయ్, ఎస్. ఛత్రపతి, ఎం.రామ్‌చరణ్, నసనిగాగన్, జీ.శశాంక్, ఏ.హర్షిత్, జీ. కేతన్‌కుమార్, కే. అక్షయ్, జీ. జశ్వంత్.

దేవాలయాలకు పోటెత్తిన భక్తులు

» శివనామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు

» వ్రతాలు ఆచరించిన భక్తులు



సోమశిలలోని లలితాంబిక సోమేశ్వర ఆలయంలో మొక్కులు చెల్లించుకుంటున్న మహిళలు

అలంపూరు, జూలై 6 (ఆంధ్రజ్యోతి): కోటి లింగాలకు నిలయమైన బాల బ్రహ్మేశ్వర స్వామి, ఐదో శక్తి పీఠమైన జోగుళాంబ సన్నిధిలో తొలి ఏకాదశి, ఆదివారం సెలవు దినం కావడంతో పెద్ద ఎత్తున భక్తుల రద్దీ నెలకొంది. స్వామి వారి ఆలయంలో గణపతి పూజ, స్పర్శ దర్శనం, అభిషేకం, జోగుళాంబ అమ్మవారికి త్రిశతి, ఖడ్గ మాల, కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారికి ఒడి బియ్యం, చీరలు, నిమ్మకాయ హారాలు సమర్పించేందుకు గంటల తరబడి క్యూలైన్లో వేచి ఉండి దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో, అందులోనూ మొహర్రం కలిసి రావడంతో పుష్కర ఘాట్, షాలిపహిల్వాన్ దర్గా, ఉభయ ఆలయాల వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉమామహేశ్వరానికి పోటెత్తిన భక్తులు

అచ్చంపేట: ఉమామహేశ్వర క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. స్వామి దర్శనం కోసం గంటల కొద్ది క్యూలైన్లలో నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. దిగువన ఉన్న భోగమహేశ్వరం వద్దనే వాహనాలను పోలీసులు నిలిపివేశారు. కొండపైకి ఆర్టీసీ బస్సులను మాత్రమే అనుమతిచడంతో ఘాట్‌రోడ్డులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదు. స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.

లొద్ది క్షేత్రంలో భక్తుల సందడి

నల్లమల అభయారణ్యంలో వెలిసిన లొద్దిమల్లయ్య దర్శనానికి అటవీశాఖ ఆంక్షలను ఉపసహరించుకోవడంతో పెద్దఎత్తున భక్తులు తరలివెళ్లి దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

మార్మోగిన శివనామస్మరణ

కొల్లాపూర్: నల్లమల్ల అడవులు ఏరులై పారే కృష్ణానది సాక్షిగా తొలి ఏకాదశి సందర్భంగా కొల్లాపూర్ మండలంలోని సోమశిల గ్రామంలో శివ నామస్మరణ మార్మోగింది. సోమశిల గ్రామంలో పురాతన సోమేశ్వర ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఏకాదశి సందర్భంగా లలితాంబిక సోమేశ్వర ఆలయం ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. భక్తుల కోసం కొల్లాపూర్ నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు.



ఉమామహేశ్వర ఆలయ పరిసరాల్లో భక్తులు



అలంపూర్‌లో జోగుళాంబ అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

ఇంటర్వ్యూ..

సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభు



అచ్చంపేటటౌన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభు అన్నారు. వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులతో ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యం అందిస్తున్నామని ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

ఆసుపత్రిలో సరిపడా సిబ్బంది ఉన్నారా ?

ఆసుపత్రిలో ప్రస్తుతం 10 మంది డాక్టర్లు ఉన్నారు. ఇంకా ఐదుగురు డాక్టర్లు అవసరం.

ఆసుపత్రిలో సరిపడా మందులు ఉన్నాయా ?

ఆసుపత్రిలో అన్ని రకాల వైద్యానికి సరిపడా మందులు ఉన్నాయి.

గర్భిణులకు సరైన వైద్యం అందుతోందా?

గర్భిణులకు ఆసుపత్రిలో స్కానింగ్ సెంటర్ లేదు. వారిని జిల్లా ఆసుపత్రికి పంపుతున్నాం. గర్భిణుల వైద్యం కోసం డాక్టరు లేరు. త్వరలో వస్తారు.

ఆసుపత్రిలో ఏమైన సమస్యలు ఉన్నాయా, సరైన పరికరాలు ఉన్నాయా ?

ఆసుపత్రిలో అన్ని రకాల పరిసరాలు ఉన్నాయి. ఎలాంటి సమస్యలు లేవు. వైద్యుల సమస్య కొంత ఉంది.

న్యూస్ బాక్స్

సార్వత్రిక సమ్మెకు కేవీపీఎస్ సంపూర్ణ మద్దతు

కల్వకుర్తి, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెకు కేవీపీఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరశురాములు తెలిపారు. సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాలు పాల్గొని విజయవంతానికి కృషి చేయాలని ఆయన కోరారు. కల్వకుర్తి పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం కేవీపీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. కార్మికుల శ్రమ శక్తి కార్పొరేటర్లకు అధిక లాభాలు చేకూర్చే విధంగా మోదీ ప్రభుత్వం నాలుగు లేబర్‌కోడ్‌లను తెచ్చిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడంలో ప్రజలు, కార్మికులు భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పులిజాల అశోక్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చిలుక బాల్‌రెడ్డి, కేవీపీఎస్ నాయకులు కేశవులు, కుర్మయ్య, రవి, రాములు, ప్రజానాట్య మండలి నాయకులు జగన్, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

'సమ్మెను విజయవంతం చేయాలి'

వంగూరు, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 9న దేశ వ్యాప్తంగా నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బాలస్వామి కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రద్దు చేసి లేబర్ కోడ్‌లను తీసుకురావడం బాధాకరమన్నారు.

కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కల్వకుర్తి, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : ఐక్యత ఫౌండేషన్, శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో కల్వకుర్తిలో నిర్వహిస్తున్న ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మానవతా ఫౌండేషన్ అధ్యక్షురాలు, డాక్టర్ రమ్య కోరారు. కల్వకుర్తి పట్టణంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కంటి పరీక్షల అనంతరం అవసరమైన వారికి సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ సింగోటం గ్రామ కమిటీ ఎన్నిక

కొల్లాపూర్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మ శ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కొల్లాపూర్ మండల పరిధిలోని సింగోటం గ్రామంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి వీరపాగ రాముడు మాదిగ ఆధ్వర్యంలో గ్రామ అధ్యక్షుడిగా ఎల్లపోగు రమేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా వై. బాలకృష్ణతోపాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈనెల 7వ తేదీన ఎమ్మార్పీఎస్ జెండా పండుగను ప్రతీ గ్రామంలో ఘనంగా నిర్వహించాలని కోరారు.

రేపు రెడ్డి జాగృతి ఆత్మీయ సన్మానం

నాగర్‌కర్నూల్ టౌన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 8న మంగళవారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో నిర్వహిస్తున్న రెడ్డి జాగృతి ఆత్మీయ సన్మాన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని రెడ్డి జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండకింద మాధవరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్థికంగా వెనకబాటుకు గురైన రెడ్లకు రాష్ట్రంలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాగృతి ఆత్మీయ సన్మాన మహోత్సవానికి జిల్లాలోని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మేధావులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి

- ఆలయాల్లో ఉపవాస దీక్షలతో పూజలు చేసిన ప్రజలు

అచ్చంపేటటౌన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : తొలి ఏకాదశి వేడుకలు పట్టణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుంచే ఆలయాలకు భక్తులు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. భ్రమరాంబికా ఆలయంలో ఆలయ అధ్యక్షుడు శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రత్యేక వ్రతాలు ఆచరించారు. భక్తమార్కండేయ ఆలయంలో, కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆలయ అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భక్తులు పూజలు చేశారు. భక్తులు రాత్రివేళలో ఉపవాసదీక్షలు పూని స్వామినామజపంతో జాగారం చేశారు. ప్రధాన ఆలయాలలో భక్తులు భజన కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణ సమీపంలో పల్కపల్లి రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆలయ అధ్యక్షుడు ప్రసాద్ ఆధ్వర్యంలోఅర్చకులు అశోక్, కృష్ణ, వ్రతాలు ఆచరించారు.



దోమలపెంట కోదండ రామాలయంలో సహస్ర తులసి పూజ చేస్తున్న మహిళలు

● తాడూరు : మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో ఏకాదశి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సిర్సవాడ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాన్ని ఆచరించారు.

నల్లమలలో...

దోమలపెంట : తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని వటువర్లపల్లి, మల్లెలతీర్థం, సార్లపల్లి, దోమలపెంట, ఈగలపెంట, ఎడమ పాతాలగంగ గ్రామాలలోని శివాలయా లలో ప్రత్యేక పూజలు చేశారు. దోమలపెంటలో శ్రీ కోదండ రామాలయంలో మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సహస్ర తులసి అర్చన, కుంకుమార్చన ప్రత్యేక పూజలు సామూహికంగా చేశారు. పూజ కార్యక్రమంలో భక్తులు విజయలక్ష్మి, అనురాధ, శాంతకుమారి, మల్లేశ్వరి, యాదమ్మ పాల్గొన్నారు.



చారకొండ :దేవాలయంలో సాముహిక వ్రతాలు



అచ్చంపేట : రామలింగేశ్వర ఆలయంలో క్యూలైన్‌లో భక్తులు

● వంగూరు : డిండిచింతపల్లి శివాలయంలో స్థానికులు స్వామి వారిని దర్శించుకొని పూజలు చేశారు. గురుస్వామి విష్ణుమూర్తి, భక్తులు పాల్గొన్నారు.

సిర్సనగండ్ల దేవాలయంలో ..

చారకొండ : మండలంలోని సిరసన గండ్ల సీతారామచంద్రస్వామి దేవాల యంలో ఆలయ చైర్మన్ ఢేరం రామశర్మ, ఈవో స్వర్గం అంజనేయులు ఆధ్వర్యంలో తొలి ఏకాదశి పూజలు అర్చకులు ఘనంగా నిర్వహించారు. సీతారామచంద్రస్వామిని వివిధ రకాల పూలతో అలంకరణ చేసి పంచామృత అభిషేకం, పరమేశ్వరుడికి ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన, అఖండ భజన కార్యక్రమాలు నిర్వహించారు.

● పెంట్లవెల్లి : మండలంలోని మంచాలకట్ట, మల్లేశ్వరం, పెంట్లవెల్లి తదితర గ్రామాలో తొలి ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. శిరిడి సాయిబాబా, అభయాంజనేయస్వామి ఆలయంలో కుంకుమార్చన, ఆకు పూజ, కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అదే విధంగా ఆదర్శ గ్రామ ఐక్య సహకార సంఘం తరపున ఆలయానికి మైక్‌సెట్ వితరణ చేశారు. భోగ్యం వెంకటేశ్వ ర్లు, సుజాత, మధు పాల్గొన్నారు.



అచ్చంపేట : ఈశ్వరుడిని దర్శించుకుంటున్న భక్తులు

● తిమ్మాజిపేట : మండల పరిధిలోని అప్పాజీపల్లి శివారులో నరసన్నగుట్టపై స్వయంభువుగా వెలిసిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో తొలి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అయా గ్రామాల నుంచి ఉపవాస దీక్షలతో తరలి వచ్చిన భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. అదేవిధంగా స్థానిక ఎస్ఐ హరిప్రసాద్‌రెడ్డి దంపతులు శ్రీలక్ష్మీనరసింహస్వామిని మహాలక్ష్మీ ఆండాలమ్మ అమ్మవాళ్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు గంగాధరశర్మ స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి అష్టోత్తర శతనామావళి పాటించి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

ఘనంగా మొహర్రం

- పీర్లను దర్శించుకున్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

తెలకపల్లి, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని పీర్ల చావిడిలో ప్రతిష్ఠించిన పీర్లను ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి ఆదివారం సాయంకాలం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పీర్లకు మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే వెంబడి సింగిల్‌విండో వైస్ ప్రెసిడెంట్ మామిళ్లపల్లి యాదయ్య, కాంగ్రెస్ నాయకులు మేరే శ్రీను, తదితర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

● అచ్చంపేటటౌన్ : పట్టణంలో పీర్ల ఉత్సవాలను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని పీర్ల ఊరేగింపు చేశారు. కులమతాలకు అతీతంగా భక్తులు పీర్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. పట్టణంలోని రామ్‌రహీం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మొహర్రం సందర్భంగా పానకం తయారుచేసి ఫాతెహాలు ఇప్పించి భక్తులకు అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్య క్షుడు మహబూబ్‌అలీ, నాయకులు మస్తాన్, శ్రీనివాసచారి, బురాన్, చందు పాల్గొన్నారు.



తెలకపల్లి : పీర్లను దర్శించుకుంటేన్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

● కల్వకుర్తి : మొహర్రం వేడుకలను కల్వకుర్తి పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం కులమతాలకతీతంగా జరుపుకున్నారు. మసీదుల వద్ద యువకులు అలయ్ ఆడుతూ సందడి చేశారు. ఆయా కార్యక్రమాల్లో కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.



చారకొండ : మొహర్రం వేడుకల్లో పాల్గొన్న గ్రామస్థులు

● తిమ్మాజిపేట : మండలంలోని బావాజీపల్లి, గొరిట, గుమ్మకొండ, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు. తిమ్మాజిపేటలో పీర్ల చావిడిలో కొలువుదీరిన హుస్సేనీ ఆలంను ప్రజలు దర్శించుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు కందూర్లు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నా యకులు పీర్లను దర్శించుకున్నారు. అనంతరం పీర్లను గ్రామంలో అలయ్ ఆడుతూ ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేశారు.

● చారకొండ : మండలంలోని వివిధ గ్రామాల్లో మొహర్రం వేడుకలను జరుపుకున్నారు. భక్తులు పీర్లకు ఊదు, బెల్లం, కుడకలు, నూతన దట్టీలు సమర్పించి మొక్కులు చెల్లించుకొన్నారు. పీర్ల వేడుకలను నిర్వాహకులు కుద్దుస్, జమీర్, అహ్మద్, సవారి, అక్కి సాయిలుగౌడ్, వెంకటయ్యగౌడ్, శశాంక్, శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

పెంపుడు జంతువులపై జాగ్రత్తలు తీసుకోవాలి

- కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : పెంపుడు జంతువుల నుంచి సంక్రమించే వ్యాధుల పట్ల పెంపకందారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ఆదివారం ప్రపంచ జునోసిస్‌డేను పురస్కరించుకుని నాగర్‌కర్నూల్ పశు సంవర్ధక శాఖ అధికారి కార్యాలయంలో రేబీస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. పెంపుడు జంతు వులకు టీకాలు వేయించాలని సూచించారు. చాలా మందికి పెంపుడు జంతువులపై అమితమైన ప్రేమ ఉంటుందని, ఆ జంతువుల పట్ల సరైన జాగ్రత్తలు తీసుకోకుంటే అవి ప్రాణాంతక వ్యాధులకు కారణమవుతాయని అన్నారు. జునోసిస్ వ్యాధులు జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధులు వీటిలో రేబిస్, బర్డ్‌ఫ్లూ, స్వైన్‌ఫ్లూ వంటివి ఉన్నాయని తెలిపారు. పశు సంవర్ధక శాఖ అధికారి కార్యాలయ ఆవరణలో మొక్క నాటారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.జ్ఞాన శేఖర్, వైద్యారోగ్య శాఖ ఇమ్యునైజేషన్ అధికారి రవి నాయక్, పశుసంవర్ధక, వైద్యారోగ్య శాఖల అధికారులు, సిబ్బంది, జంతువుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.



పెంపుడు కుక్కలకు వేస్తున్న టీకాను పరిశీలిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

మంత్రి జూపల్లి వ్యక్తిగత కార్యదర్శికి ఘన సన్మానం

పెద్దకొత్తపల్లి, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యక్తిగత కార్యదర్శి నిరంజన్ జన్మదిన సందర్భంగా ఆదివారం మండలంలోని నాయినోనిపల్లి మైసమ్మ తల్లి సన్నిధిలో ఆయనకు పూల మాలలు, శాలువాలు కప్పి కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఘనంగా సన్మానించారు. ముందుకు పైగా మైసమ్మ తల్లి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ హనుమంతు నాయక్, రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ ధర్మతేజ, నాయకులు రమేష్, నూనె క్రాంతికుమార్, చిత్రనాథ్, జర్నలిస్టు ముచ్చర్ల దినకర్ ఉన్నారు.



నాయినోనిపల్లి మైసమ్మ తల్లి ఆలయంలో పీఏ నిరంజన్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు, అభిమానులు

బాబు జగ్జీవన్‌రాంకు ఘన నివాళి

నాగర్‌కర్నూల్ టౌన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రాం వర్ధంతిని దళిత, ప్రజా, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంఈఎఫ్ జిల్లా ఉధ్యక్షుడు దేవరపాగ ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గూట విజయ్ బాబు జగ్జీవన్‌రాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు దేవరపాగ ప్రభాకర్ మాట్లాడుతూ జగ్జీవన్‌రాం తన 50 సంవత్సరాల రాజకీయ జీవితంలో దాదాపు 30 ఏళ్ల పాటు కేంద్ర మంత్రితో పాటు అనేక పదవులను చేపట్టి పేదల సంక్షేమం కోసం అహర్నిషలు కృషిచేశారని కొనియాడారు. జగ్జీవన్‌రాం ఆయన ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని పిలునిచ్చారు. కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు కాళ్ల ప్రసాద్, లక్ష్మయ్య, బాలస్వామి, డీవీస్వామి, కురుమయ్య, బాలలక్ష్మయ్య, కురుమూర్తి, రామకృష్ణ, పర్వతాలు, ఎ ల్లయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు భాస్కర్, వెంక టయ్య పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్‌రాం విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎంమ్మార్పీఎస్ నాయకులు



బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దళిత సంఘాల నాయకుడు జోగు శేషన్న

కుల నిర్మూలన యోధుడు జగ్జీవన్ రామ్

కోడేరు : కుల నిర్మూ లన యోధుడు స్వాతంత్ర్య సమరయోధుడు జ గ్జీవన్‌రావు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో అంబేడ్కర్ విగ్రహం ముందు ఆదివారం బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులతో పాటు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అందరూ సహకరించాలి

- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

అమ్రాబాద్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : మండల అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో రూ.20 లక్షలతో చేపడుతున్న రోడ్డు మరమ్మతు పనులను ఆయన స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందన్నారు. నిధుల వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రోడ్డు విస్తరణ పూర్తి అయిన వెంటనే సెంట్రల్ లైటింగ్ సిస్టంను ఏర్పాటు చేస్తామన్నారు. అంతకుముందు మండంలోని కుమ్మరోనిపల్లి గ్రామానికి చెందిన అచ్చంపేట ట్రాన్స్‌కో ఏఈ ఆంజనేయులు తల్లి అనారోగ్యంతో మృతి చెందింది. మండల పరిధిలోని వెంకటేశ్వర్లబావి గ్రామానికి చెందిన ట్రాన్స్‌కో లైన్‌మన్ రవి తల్లి ఇటీవల పాముకాటుతో మృతి చెందింది. ఈ రెండు గ్రామలకు వెళ్లి బాధిత కుటుంబ సభ్యలను పరామర్శించారు. నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

చిన్న జంగిరెడ్డి మృతికి నివాళి

ఉప్పునుంతల : ఉప్పునుంతలలోని యశోద ఫంక్షన్ హాల్ యజమాని, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కొత్త చిన్న జంగిరెడ్డి అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుజామున మృతిచెందగా ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆ ఇంటికి వెళ్లి మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి నివాళుల్పరించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు అనంతరెడ్డి, నర్సింహారెడ్డి, అనుస ప్రాజెక్టు ప్రైవేట్ అధినేత జలంధర్‌రెడ్డి ఉన్నారు.

గుర్రంపై వచ్చిన దేశ గురువును తరిమిన గ్రామస్థులు

కల్వకుర్తి, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : మండలం ముకురాల గ్రామానికి ఓ వ్యక్తి గుర్రంపై స్వామిలా వచ్చాడు. తొలిఏకాదశి కావడంతో గుర్రంపై వచ్చిన వ్యక్తి తాను దేశ గురువు అంటూ చెప్పుకొచ్చాడు. ఆయన మాటలు నిమ్మిన అమాయక ప్రజలు కొంత మందిగుర్రానికి నీళ్లతో కాళ్లు కడిగి స్వామి ఆశీర్వాదం తీసుకున్నారు. మంది మార్బలంతో వచ్చిన దేశగురువు తీరా డబ్బులు అడగడం మొదలుపెట్టాడు. దీంతో అనుమానం వచ్చిన యువకులు నీవు ఎక్కడి నుంచి వచ్చావని దేశగురువును నిలదీయడంతో ఆయన పొంత లేని సమాధానం చెప్పడంతో అతన్ని గ్రామం నుంచి తరిమేశారు. ఇలాంటి దొంగస్వాములను నమ్మరాదని యువకులు పేర్కొన్నారు.



దేశ గురువును నిలదీస్తున్న గ్రామస్థులు

తైక్వాండో బెల్ట్ గ్రేడింగ్ టెస్టులో విద్యార్థుల ప్రతిభ

కొల్లాపూర్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : కొల్లాపూర్ పట్టణంలో ఆదివారం నిర్వహించిన తైక్వాండో కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్టులో కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన విద్యార్థులు మండల పరిధిలోని వివిధ గ్రామాలైనా సింగోటం, చింతపల్లి, ఎన్మన్‌బెట్ల, విద్యార్థులుఈ గ్రేడింగ్ టెస్టులో పాల్గొన్నారు. ఈ గ్రేడింగ్ టెస్టులో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచినట్లు తైక్వాండో కోచ్ చెనమోని భాస్కర్ యాదవ్ తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శేఖర్ విద్యార్థుల ప్రతిభను పరీక్షించి విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేసి ప్రశంసించారు. తెలంగాణ స్టేట్ తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్రీహరి మాస్టర్, సీనియర్ మాస్టర్ శరబంద రాజు, కోచ్‌లు భాస్కర్ యాదవ్, ఉపేందర్, శివకుమార్, మల్లేష్, రవీందర్ పాల్గొన్నారు.



తైక్వాండో బెల్టు గ్రేడింగ్ టెస్టులో పాల్గొన్న విద్యార్థులు

మద్యం తాగి వాహనాలు నడపరాదు

- ఎస్ఐ జగదీశ్వర్

కోడేరు, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమని ఎస్ఐ జగదీశ్వర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వాహనదారులను డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా వాహనదారులకు సలహాలు, సూచనలు చేశారు.

భక్తి శ్రద్ధలతో తొలి ఏకాదశి

కల్వకుర్తి, జూలై 6 (ఆంధ్రజ్యోతి): తొలి ఏకాదశి వేడుకలను ఆదివారం ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మహిళలు ఉపవాస దీక్షతో పూజలు చేశారు. కల్వకుర్తి పట్టణంలోని కన్యకాపరమేశ్వరి దేశాలయం, ఆంజనేయస్వామి దేవాలయం, శివాలయం, వెంకటేశ్వరస్వామి దేవాలయాలను భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

● తెలకపల్లి : మండల కేంద్రంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలలో హిందువుల పర్వదినమైన తొలి ఏకాదశి సాంప్రదాయం ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని శివాలయం, కన్యకాపరమేశ్వరాలయం వివిధ గ్రామాలలోని ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలలు అందజేశారు.

ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి

కందనూలు, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆదివారం శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతిని బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రకౌన్సిల్ నెంబరు సుధాకర్‌రెడ్డి, టౌన్ అధ్యక్షుడు ప్రమోద్ కుమార్‌లు శ్యాంప్రసాద్ ముఖర్జీ దేశానికి చేసిన సేవలను ఒకనియాడారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సెక్రటరీ చందు, తాడూరు మండల అధ్యక్షుడు సుదర్శన్, టౌన్ మాజీ అధ్యక్షుడు ఎ.రాము, సీనియర్ నాయకులు యాదగిరి రావు, సుధాకర్, నాగర్‌కర్నూల్ మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, టౌన్ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్‌రెడ్డి, బొట్టు శ్రీను, ఉపాధ్యక్షులు బాలరాజు, నాయకులు సూరిబాబు, జాజాల పరశురాములు, సంజయ్, బ్రహ్మం తదితరులు ఉన్నారు.



శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతిలో పాల్గొన్న బీజేపీ నాయకులు

రేపు టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా మహాసభలు

- జిల్లా కన్వీనర్ గోలి సుదర్శన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ టౌన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 8న జిల్లా కేంద్రంలోని రూబీ గార్డెన్‌లో నిర్వహించ తలపెట్టిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కన్వీనర్ గోలి సుదర్శన్‌రెడ్డి కోరారు. ఆదివారం జిల్లా ఓ ప్రైవేటు హాల్‌లో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మంగళవారం జిల్లా కేంద్రంలోని రూబీ గార్డెన్‌లో నిర్వహించనున్న ఈ జిల్లా మహాసభకు ముఖ్య అతిథులుగా మంత్రి జూపల్లి కృష్ణారావు, పార్లమెంటు సభ్యులు మల్లు రవి, శాసనమండలి సభ్యుడు కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, కూచకుళ్ల రాజేష్‌రెడ్డి హాజరు కానున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్‌అలీ, ప్రధాన కార్యదర్శి కే.రాంనారాయణ, కార్యదర్శి మధుగౌడ్‌తో పాటు ఐజేయూ నాయకులు దేవులపల్లి అమర్, నగునూరి శేఖర్ హాజరు కానున్నారని తెలిపారు. జిల్లా మహాసభలకు టీయూడబ్ల్యూజే(ఐజేయూ) మండల, నియోజవర్గ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) సీనియర్ జర్నలిస్టులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ఏకలవ్యుడికి ఘన నివాళి

తెలకపల్లి జూలై 6 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో ఏకలవ్య జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం ముందు ఉన్న ఏకలవ్య విగ్రహానికి మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన పలువురు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఏకలవ్యుడు విలువిద్యలో ఎంతో ప్రావీణ్యం పొందాడని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ తహసీల్దార్ రాములు, న్యాయవాది రజని కుమార్ వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



ఏకలవ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు